16 పేజీలు సంపుటి 6 సంచిక 4 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 1-8-77 1 రూపాయి

కాగడా



చెయ్యి పైకెత్తడం సైజులు ధృవీకరించడానికి. కాలు పైకెత్తడం కొల్తలు నిరూపించడానికి. దీవతు చెందిన బాగ్రఫీ పూర్తిగా చదువుకోవచ్చు యిక్కడ పాఠకులు. ఎందుకీ పోజిచ్చి యిలా నిలబడిందన్న హిస్టరీ భగవాన్ ప్రొడక్షన్స్ వారి తొలి చిత్రంలో లభిస్తుంది!

సొంతసగింగ్ బోటు: జానకి జవాబు

సమీక్ష

సగం తగులబడ్డ శవం మడత నలగని చొక్కాతో సముద్రతీరానికి ప్రాణంతో కొట్టుకొస్తుందన్న విచిత్ర సత్యాన్ని బైటపెట్టిన "రాజారమేష్"

రాజారమేష్ ఒక సంస్థానాధిపతి. ఏ సంస్థానాధిపతి? ఏ రోజుల్లో? అన్న డిటైల్స్ యీ చిత్రంలో మనకు అంతగా కనబడవు యీ కాలానికి చెందిన లా అండ్ ఆర్డరూ అధికార్లూ ఎక్కడా కన బడరు గనుక.

రమేష్ కళా హృదయుడు. సంగీత నృత్య సాహితీ పిపాసి. ఇంట్లో పెళ్ళాం (వాణిశ్రీ) గొల్లుమంటున్నా యిరవైనాలు గ్గంటలూ ఆడవాళ్ళ అంగాంగ నృత్య విన్యాసాల్లో తలమునకలుగా 'కళారాధన' చేస్తూనే వుంటాడు! సాహిత్యం గురించి కూడా ఒకమాట మాట్లాడతాడేగాని ఎప్పుడూ ఏ సీనులోనూ ఓ కవీ కన బడదు "రాజపోషణ" అనుభవించడానికి! తనకంటాన్నీ కొత్తపిల్లల కొత్తకొత్త చిందుల్ని (అలా అనకూడదు మనం— నాట్యాలుగా ఒప్పుకుని తీరాలి) మాత్రమే కళలుగా స్వీకరించి యీ రెండింటినీ సదా మేళవించుకుంటూ గడిపేస్తూ వుంటాడు కాలం. చిన్నప్పట్నుంచీ తనిచ్చిన ఆర్థిక వసతుల్లో చదువుకుని పైకొచ్చిన ఒక డాక్టర్‌ను తన ఆస్థానానికి డాక్టర్‌గా నియమించుకుంటాడు. ఈ డాక్టర్ జగ్గయ్య. అటు అభర్త 'కళకు' చెందిన తన్మయతల్లో కాలం గడిపేస్తుండగా యిటు భర్త "సుఖా"లకు కరువాచిన భార్య సంగతి తను చూసుకుందామనుకుంటాడు. రాజా రమేష్‌కు రోజు రోజుకూ ఒళ్ళు చెడే మందులిస్తూ, అవకాశం దొరికిన ఒక రోజున ఆయన భార్య వాణిశ్రీకి మత్తు మందేదో యిచ్చేసి జాకెట్టు హుక్కులు కూడా వూడదియ్యనవసరం లేకుండానే ఆ 'కాస్తా' కానిచ్చేస్తాడు విలాసిని అనే ఆమె చెలికత్తె సాయంతో. క్రమంగా రమేష్ ఆరోగ్యమూ చెడుతుంది. వాణిశ్రీ జగ్గయ్య బ్లాక్‌మెయిలింగ్‌కు గురౌతుంది. పాయిజన్ యింజక్షన్‌తో కడతేర్చి పారే స్తాడు కూడా. శవాన్ని దహనం చేస్తుం డగా పెద్దవాన వచ్చి, అది అర్జంటుగా గొప్ప తుఫానుగా మారి, ఆ తుఫాను జలప్రళయంగా తయారై, ఆ జల ప్రళయంలో సముద్రమేదో భూమ్మీద నీళ్ళేవో తెలియకుండాపోయి ఏం జరిగిందో తెలియని పరిస్థితుల్లో (ప్రేక్షకులకు) ఆ శవం ఒంటిమీద చొక్కా కూడా నలక్కుండా దక్కటి పంచెకట్టుతోసహా సముద్రతీరాని కొట్టుకొస్తుంది సజీవంగా! ఇది ఏమిటి? ఎలా? అని ప్రశ్నిస్తే, వాడుచస్తే తెలుగు ప్రేక్షకుడు కాడన్న భరోసా నిర్మా తలకూ దర్శకుడికీ ముమ్మరంగా వుండ బట్టి గందరగోళంగా స్టాక్‌షాట్స్ తెగ గుప్పిపారేశారు. ప్రాణంతో కొట్టుకొచ్చిన శవానికి మతి మాత్రం వుండదు కథ అలా కోరుకుంది గనుక! మతిలేని రమేష్‌ను తమ జమీందారుగా గుర్తిస్తుంది ప్రజ. ప్రజతోపాటు "శీలం" పోగొట్టు కున్న భార్య కూడా అనుమానిస్తుంది! ఈ రోజుల్లో ఎంక్వైరీ కమీషన్స్ సర్వ సహజమైపోయాయి గనుక అర్జంటుగా ఆకాలపుకథ యీ కాలానికి తిరిగొచ్చి ఒక కమీషన్ను అప్పాయింట్ చేస్తుంది అతడు రాజారమేష్ అవునో కాదో తెలుసు కుందుకు. జగ్గయ్య వాణిశ్రీని ఏ నిజం కమీషన్‌కు చెప్పవద్దని బెదరిస్తాడో ఆ నిజాన్ని ఆమె చెప్పేస్తుండగా కక్ష కట్టిన ఆ పెద్దమనిషి మతిలోకి వచ్చిన జమీం దార్ని కమీషన్ ఎదుటే కాల్చి చంపబో తాడు. ఆ తర్వాత 'కమీషన్ కనబడదు మనకు ప్రజాశక్తి' విజృంభించి కార్నర్ చేసి జగ్గయ్యను హతమార్చిపారెయ్య డంతప్ప. బహుశా 'ప్రజాశక్తి' లో కమీ షన్‌కూడా ఆహుతైపోయుంటుంది అప్టాల్ ప్రభుత్వం అప్పాయింట్ చేసింది కనుక! పిస్టల్‌దెబ్బనుంచి కోలుకున్న రమేష్ తనసంస్థానాన్ని 'ప్రజాశక్తి'కి అప్పగించేసి, తను దెబ్బతినేటప్పుడు అడ్డుకున్నపాపానికి అసువులు కోల్పో యిన వాణిశ్రీకి దుప్పటి కప్పేసి, నిటారుగా నడిచి చక్కాపోతాడు నిక్క చ్చిగా అక్కినేనిలాగే!

భర్త 'అక్కినేని' 'కళా' కండూతిలో మునిగిపోగా, జగ్గయ్య తనకింత మత్తు మందివ్వగా సగంసగం మైకంకమ్మిన వాణిశ్రీ తలుపుతెరిచి భర్త వున్న మంది రంవైపు చూసిన ఒకచూపూ ఎక్స్‌ప్రెషనూ మాత్రమే యీ చిత్రంలో కనబడ్డ నిజ మైనకళ. జోహారుచెయ్యొచ్చు ఆ ఒక్క షాట్‌లో ఆమె కనబర్చిన అపురూపమైన భావప్రకటనకు. తక్కిన ఆడతనాల్లో ఆమెకంటే ఆమెచెలికత్తె విలాసినే బాగుంది జగ్గయ్యదావిలోకి తోసిచంపే సేంతవరకూ. కాంచన అందాల పొదు గులూ విలాసినిగా విజయలలిత పొం గులూ, జయమాలిని గోచీడాన్సులూ వగైరా ఆకర్షణలువున్నయీచిత్రం విజయ వంతమైతే ఆదంతా తనగొప్పే అని అక్కినేని చెప్పుకుందుకు! పాటలుకొన్ని బాగున్నాయి మాటలు ఓ మాదిరిగా వున్నాయి. అక్కినేని సెకండ్‌హాఫ్‌లో డమ్మీ. శ్రీ మధుసూధనరావు యీ చిత్రా నికి దర్శకులు!



కాస్త జాగ్రత్తపడ్డట్టుంది యీమధ్య దీప. ఊరబెట్టిన మునప్పండిలా అటూ యిటూ పాకిపోయిన అవయవాల్ని కాస్త అదుపులోకి లాక్కుంది. మొదళ్ళు కుదురుగా వున్నాయిప్పుడు. ఎత్తులు స్వస్థానాల్లోకి చేరుకున్నాయి. బాహు మూలాల్లో కుర్రతనపు బిగి యిప్పుడు కనిపిస్తోంది. సించున్న యీవిగ్రహం పడుకుంటే ఎలావుంటుందన్నది కూడా భగవాన్ ప్రొడక్షన్స్ వారి తొలి చిత్రంలో చూస్తారు 'కళాకండూతి' గల ప్రేక్షకులు!

ఉత్తరాలు

పెళ్ళికిముందు ప్రోమిస్‌లు!

మంజులకు విజయకుమార్ అనే తమిళ నటుడితో పెళ్ళయిపోయిందని కొన్ని పత్రికలు ప్రచురించాయి. అతడికి ముగ్గురు నలుగురు పిల్లలుకూడా వున్నారు. నేనంత పిచ్చిదాన్నా, పెళ్ళివార్త అబద్ధం అంది మంజుల కొన్ని పత్రికల్లో. పెళ్ళి అబద్ధం అని ఆవిడే చెప్పుకుందిగనుక అదినిజం. నిజం అన్న యీ నిజంలో ఏ కించిత్తయినా అబద్ధముండకపోతే యింత పొగ రాదుగదా! పెళ్ళి అబద్ధమందిగాని తక్కింది దేదీ లేదనలేదు. అడిగితే అదీ అబద్ధమన వచ్చును. అందుకే దయచేసి పాఠకుల సంతృప్తికోసమైనా పత్రికలవాళ్ళు అందుకు ప్రయత్నించరని ఆశిస్తాను.

పోతే ప్రమీలకు పెళ్ళయిపోయింది. హనీమూన్‌కి వెళ్ళబోయి మానేసిందట! ఎందుకని? తమిళనటి సుజాతకూడా పెళ్ళి చేసుకుంది. హనీమూన్‌కు అమెరికా వెడుతున్నాను అంది ఆ మధ్య. సినిమాల్లో మానేస్తున్నాను అంది. ఇప్పుడు సినిమాల్లో పనిచేస్తానంటోంది హనీమూన్‌కు వెళ్ళడం కుదర్లేదట! పెళ్ళికి ముందిచ్చిన ప్రోమిస్‌లు పెళ్ళి అయాక నిలుపుకోవడంలేదు పెళ్ళికొడుకులు అనిపిస్తోంది పాపం యీతారల తీరుచూస్తుంటే! అనుమానాలన్నవీ అసహ్యాలన్నవీ పెళ్ళి అయిన తర్వాతనే వస్తూవుంటాయా సినిమాతారల పెళ్ళిళ్ళ విషయంలో? యిలాటి 'విద్రోహు'లైన పెళ్ళికొడుకుల మీద యాక్షన్ తీసుకొనే అధికారం ఆర్టిస్టుల సంఘానికిలేదా? వుంటే ఎందుకు ఊరుకున్నట్టు అధ్యక్షులు ప్రభాకరరెడ్డి గారు? వెంటనే ఆలోచించాలి.

ఎస్. ఆర్. అవధాని—తణుకు

వార్తలు వ్యాఖ్యలు

జమునమీద డ్రైవర్ భార్య పిర్యాదు

శ్రీమతి జమున యిటీవల చచ్చిపోయిన తన డ్రైవర్ కుటుంబానికి సినీ ఆర్టిస్టుల అసోసియేషన్ పబ్లిక్ ఛారిటీస్ ట్రస్టునుంచి కొంత జీవనభృతి కల్పించ కోరినట్లూ, ఆ కోరికను ట్రస్టు ఆమోదించనందున ఆమెకు ట్రస్టుమీదా అసోసియేషన్ మీదా ఆగ్రహం కలిగినట్లూ తత్ఫలితంగానే ఆమెకూ అసోసియేషన్‌కూ మధ్య కలతలు ఏర్పడ్డట్టు గత కాగడా ప్రచురించింది. తనదగ్గర కొంతకాలంగా పనిచేసి చనిపోయిన డ్రైవర్ కుటుంబాన్ని సానుభూతి అనేది వుంటే ఆదుకోవడం జమున వ్యక్తిగత కర్తవ్యం. కనుకనే ట్రస్టు ఆమె అభ్యర్ధనను త్రోసిపుచ్చింది.

ఈ మధ్య ఆ డ్రైవర్‌భార్య తెలుగు సినీ ఆర్టిస్టుల అసోసియేషన్‌కు జమున మీద ఒక పిర్యాదు చేసింది. తనభర్తకు (చనిపోయిన) రావలసిన కొంత పైకాన్ని జమున ఎగవేసిందన్నదే ఆ పిర్యాదు. పైగా ఆమెతల్లి జమునవద్ద ఆయాగా పనిచేసేదనీ యిటీవలనే ఆమెను ఉద్యోగంనుంచికూడా తొలగించి పారేసిందనీ మరో ఆరోపణ. నిర్మాతలకు చాలాకాలం ఆఫీసులో పనిచేసిన ఆఫీస్‌బోయ్‌లూ తారలకు డ్రైవర్లూ మేకప్ మేన్‌లూ అప్పుడప్పుడు 'ప్రమాదకరాలు' గామారిపోతూ వుంటారు. పనిమానేసిన తర్వాత ఎన్నోరకాల కధలూ ఆరోపణలూ అభియోగాలూ వింటూ వుంటాం వీళ్ళనుంచి. ఆర్టిస్టుల సంఘం డ్రైవరుభార్య కంప్లెయింటుమీద విచారణకు పూనుకుంటే యే విషయాలు బుజువవుతాయన్నదియిప్పుడప్పుడే చెప్పలేం!

ట్రస్టు ఛైర్మన్ శ్రీ జగ్గయ్య ప్రకటన

తెలుగుసినీ ఆర్టిస్టుల అసోషియేషన్ పబ్లిక్ ఛారిటీస్ ట్రస్టు ఛైర్మన్ శ్రీ కె. జగ్గయ్య యిటీవల పత్రికలకు విడుదల చేసిన ప్రకటన పాఠమిది.

"తెలుగుసినీ ఆర్టిస్టుల అసోషియేషన్ పబ్లిక్ ఛారిటీస్ ట్రస్టును గురించి యిటీవల కొందరు- పరోక్షంగానే కావచ్చు- చేస్తున్న ప్రచారం నాదృష్టిలోకి వచ్చింది. ఈ సందర్భంగా ట్రస్టుసాగిస్తున్న కార్యకలాపాలగురించీ నిర్వహణ విధానాన్ని గురించీ నలుగురికీ తెలియజెయ్యడం నా ధర్మంగా భావిస్తున్నాను.

తెలుగుసినీ ఆర్టిస్టుల అసోషియేషన్ యీ ట్రస్టును 1973 డిశంబరులో రిజిష్టర్ చేసింది. శ్రీ జి. ఎస్. ఆర్. కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, రంగారావు, శ్రీమతి జమున ట్రస్టీలుగానూ నేను ఛైర్మన్‌గానూ యింతకాలంగా వ్యవహరిస్తున్నాము.

రంగారావుగారు స్వర్గస్థులయిన తర్వాత శ్రీ ప్రభాకర రెడ్డిగార్ని కో-అప్ట్ చేసుకున్నాము. అసోషియేషన్ సభ్యులు సమకూర్చిన విరాళాలతో నాలుగు గ్రౌండ్ల స్థలాన్ని కొన్నాము. అందులో ట్రస్టు, అసోషియేషన్ల కార్యాలయాన్నీ ఒక ప్రదర్శనశాలనూ ఏర్పాటుచేయ సంకల్పించాము.

తెలుగు ప్రపంచ మహాసభలకు యీ ఆర్టిస్టుల అసోషియేషన్ యిచ్చిన సహకారానికి ప్రతికృతిగా మూడులక్షల రూపాయలు అందుకోగలిగింది. ఈ మొత్తాన్ని మద్రాసు టి. నగర్‌లోని ఆంధ్రాబ్యాంక్‌లో ఫిక్సెడ్‌డిపాజిట్‌గా వుంచాము. 'సినిమా వైభవం' డాక్యుమెంటరీ చిత్రాన్ని అమ్మడంవల్ల మరో 50 వేలు లభించింది ఇది కూడా ఫిక్సెడ్‌డిపాజిట్‌గానే వుంచాము. అసలుద్రవ్యాన్ని ముట్టుకోకుండా అందుమీదవచ్చే వడ్డీని మాత్రమే అత్యవసర పరిస్థితుల్లోనూ వ్యక్తుల విషయంలోనూ వెచ్చిస్తున్నాము.

1975 ఏప్రిల్‌వరకూ శ్రీ నాగభూషణంగారు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్‌గా వ్యవహరించగా అప్పటినుంచి నేను ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నాను.

వెంటనే నేను పిటీషన్స్ అండ్ గ్రాంట్స్ సబ్‌కమిటీని ఒకదాన్ని ఏర్పాటు చేశాము. ఈ సబ్‌కమిటీకి నేను ఛైర్మన్‌గానూ, గుమ్మడి కృష్ణ సభ్యులుగానూ, వున్నాము. ఎడ్మినిస్ట్రేషన్ అండ్ ఎస్టేట్స్ సబ్‌కమిటీ అని మరోదాన్ని కూడా ఏర్పాటు చేశాము. దానిలో శోభన్‌బాబు కృష్ణంరాజు రాజబాబు జమున సభ్యులు నేనే ఛైర్మన్.

పిటీషన్స్ అండ్ గ్రాంట్సు సబ్‌కమిటీ తక్షణం కార్యరంగంలోకి దూకి అత్యవసర పరిస్థితుల్లోవున్న క్షుద్బాధితుల అప్లికేషన్లను పరిశీలించి తొలిసారి తగిన అర్హతగల వృద్ధులకు జీవితకాలం ధన సహాయాన్ని మంజూరు చేసింది. నెలనెలా వీరికి ఆ పైకం ముడుతుంది. ఈ విధంగా యిప్పటికి 14మంది అన్నార్తులకూ వికలాంగులకూ జీవితభృతిని ఏర్పాటుచేశాము. ఇందులో 9 మంది ఆడవాళ్ళు. స్థితిగతులులేని పిల్లల చదువులకూ అవసరమైనచోట్ల వైద్య చికిత్సలకూ కొంత సహాయము చేస్తున్నాము. 1977 చివరివరకూ 67800 రూపాయలు యీ సత్కార్యములకోసం వినియోగించడం జరిగింది. ప్రధానమంత్రి రిలీఫ్‌ఫండ్‌కూ ముఖ్య మంత్రి రిలీఫ్‌ఫండుకూ ఇందులోంచే కొంత మొత్తాన్ని అందించాము.

అత్యవసర పరిస్థితుల్లో వున్నవారికి వెంట వెంటనే సహాయాన్ని అందిస్తూ, అంతకంటే తక్కువ యిబ్బందుల్లోవున్న వారికి కొంతవ్యవధిలో పరిశీలనలు జరిపి సహకరిస్తూ వ్యవహరిస్తున్నాము. ఇందులో కులమత వర్గ వర్ణవివక్షతలు అన్నవి లేవు. రికమెండేషన్స్‌కు అవకాశం యివ్వడంలేదు (కమిటీ మెంబర్లయినాసరే!) అప్లికేషన్లకుచెందిన వారి అర్హతలనూ వాస్తవ పరిస్థితులనూ క్షుణ్ణంగా పరిశీలించినమీదటనే ఆర్థిక సహాయం శాంక్షన్ చెయ్యడం జరుగుతోంది.

ట్రస్టుకుచెందిన ఎకౌంట్సూ కార్యక్రమాల వివరాలూ ఎప్పుడు ఏ పెద్దలుగాని ముఖ్యులుకాని వచ్చి అడిగినా చూపించడానికీ వివరించడానికీ అసోషియేషన్ (ట్రస్టు) కార్యాలయం ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది.

ట్రస్టు యింకా సాధించవలసింది ఎంతో వుంది. అసోషియేషనూ, అందులోని సోదర సోదరీ మణులూ యీ పురోగమనానికి మరింత తోడ్పాటుయిస్తే విధిగ ట్రస్టు మరెందరో విధివంచితులకు యితోధికంగా సహకరిస్తుంది"

(తెలుగు సినీ ఆర్టిస్టుల అసోసియేషన్ ఏర్పాటుచేసిన ట్రస్టు సాధిస్తున్న సదుద్యమాన్ని గురించిన అనేక వివరాలు గత సంచిక కాగడా ప్రచురించింది. అవే విషయాల్ని యీ ప్రకటనలో ఛైర్మన్ శ్రీ జగ్గయ్య మరోసారి స్థూలంగా ధృవీకరించారు. శ్రీ జగ్గయ్య స్టేట్‌మెంటులో "కమిటీ మెంబర్లయినా సరే" రికమెండేషన్స్‌కు విలువ యివ్వడం జరగదు అన్నారాయన. జమున తన డ్రైవర్ కుటుంబానికి రికమెండ్ చేసినట్టుగాను కమిటీ తిరస్కరించినట్టుగాను గత కాగడా ముందుగానే వెల్లడించింది! —ఎడిటర్



మందు వున్నప్పుడు మగువ దొరికితే అంతకంటె స్వర్గంవుండదు. మగువ కూడా మందుకొడితే మరి చెప్పాలా కధ! ఉదయం కళ్ళు తెరిచి వెతుక్కోవడం మొదలెడితే స్కర్టు చీరవాక్రిందా బనీను బెంచీవెనకా అసలంటూ వుండి చస్తే బాడీ బాత్‌రూము నీళ్ళతూములోనూ దొరకుతాయి! త్రిమూర్తి వారి ప్రొడక్షన్ నెం. 4 లో ప్రొహిబిషన్‌నుఉల్లంఘిస్తున్న కుమారి జయమాలిని!

రాజమండ్రీలో రేప్ ఘట్టం!

కాగడాశర్మగార్కి,

రాజమండ్రీలో దీపమీద రేప్ సీను! అంతంత సైజు లెదిగిన చోట రేప్ ఎంత బాగుంటుందన్నది వూహించుకోగలరు! హాయిగా ప్రేయసీ ప్రియుడూ గదిలోకి పోయి పరస్పరం మీదపడితే వుండదు రేప్‌లో వున్న థ్రిల్లు! అయితే దీపమీద జరిగిన యీ రేప్ (ప్రయత్నం) సినిమాలో సీను కాదు. "నిజంగా" అని చెప్పుకుంటోంది యీ ఊరు. ఆరు గ్లాసులు పట్టిన తర్వాత దీప సొగసులు "చల" నాన్ని కలిగించాయట హీరోలో. ఆమెకూడా కొత్త చనువిచ్చిందన్నది అంతవరకూ చూర్చున్న వాళ్ళు చూశారు. ఆ చనువును మందుకొట్టిన తర్వాత అతగాడు అపార్థం చేసుకుని మీదకురికాడో అసలు చనువే యివ్వలేదో మనకు తెలియదు గాని మహా న్యూసెన్సు! అసలే బరువైన విగ్రహమేమో కద లేక యీడ్చుకుంటూ వరండాలోకి (హోటల్) వూడి పడిందట ఎలాగో! మొత్తం మీద రసాభాసు! రేప్ జరగలేదు! క్షమాపణలూ కాళ్ళు పట్టుకోవడాలూ తెలివొచ్చిన తర్వాత తనలో కలిగిన "చల" నానికి ఆయనగారి మౌనమూ అన్నీసవ్యంగా సాగిపోయి ఎలాగో షూటింగుకు పోగలిగారు తిరిగి! ఇవీ మన ఔట్‌డోర్ షూటింగులు! అదే నిజమైన సినిమా సీన్ అయుంటే అంత బాగాచేసి వుండరు ఆ యిద్దరూ కూడా అంటున్నాడు అందులోని ఒక పార్ట్నర్! ఛాన్సు పోయింది— జరగబోయేది యేంటిసిపేట్ చేసివుంటే కెమెరా రెడీ చేసుకుని వుండేవాళ్ళు!

—యస్. ఆర్. స్వామి-రాజమండ్రి

పద్మశ్రీలన్న్యాసెన్సుకు

స్వస్తి : అభినందన

సాధారణంగా తనముందున్న వారి ముందుకాను ఉన్నతాసనం మీద కూర్చుం డకూ వదేవనే దండలు వేయిం చుకుందుకూ కొస్తంతయినా సిగ్గుపడకాడు వెన్నువిప్పునెస్పున్న వాడెవడైనా. దండమీద దండ పడిరికి ముందున్నవాళ్ళ కంటె తానేదో అధికుడనైపోయా నన్న అల్ప మైనదృక్పథం ఏర్పడి పోతుంది మరీ కొంతమందిలో. నిజానికి యీ దండలూ కుర్చీలే పాడుచేశాయి చాలామందిని అటు రాజకీయాల్లోనూ యిటు సినిమాల్లోనూ కూడా సినిమావాళ్ళకి మరీ పెరిగిపోయింది దండల పిచ్చి సన్మాన సత్కారాలపిచ్చి

ఈ పిచ్చికితోడు ఒక శుభ ముహూర్తంలో భారతప్రభుత్వం పద్మశ్రీల పిచ్చి అనే చిచ్చొకటి రగిల్చింది. ఎవార్డుగా దాన్ని ప్రభుత్వమిస్తే బి.ఎ.లు చదువుకునికూడా కొందరు మహామహులు దాని కి 'బిరుదు' అన్న భరాబు పట్టించారు. ఆ "బిరుదు"ను తమకు ఎక్కడెక్కడో ఎవడోయిచ్చిన అడ్డమైన టైటిల్స్‌మధ్యా యిరికించి మరింత పెంట పులిమారు. అనేకసార్లు కాగడావంటి పత్రికలు హెచ్చరించాయి 'అయ్యల్లారా! అమ్మల్లారా! అవి బిరుదులుకావు ఎవార్డులు, వాటికి కళంకం తేకండి' అని. కాని ఒక్కడూ వినలేదు. ఒక్కతెకూడా మానలేదు! రాను రాను సినిమాలకి ఉత్తమ చిత్రాలంటూ యిచ్చే ఎవార్డులుకూడా యిలాగే తగులడ్డాయి. ఢిల్లీకి ఓ పడుచుతారను పట్టుకుపోతే చాలు ఒక ఎవార్డు! ఢిల్లీకివెళ్ళి అశోకాలో రెండురోజులు మకాం వేస్తే ఎవార్డు 'యీజీగా' వచ్చేస్తుంది మరీ కొందరాడపిల్లలకి. మగాళ్ళకి రాష్ట్రమంత్రుల సిఫార్సులు! ఎన్నో తగులడ్డాయి యిందులో యీ ట్రిక్స్!

యిప్పటికైనా భారతప్రభుత్వం సత్యాన్ని సొంత కళ్ళతోచూసింది. ఎవార్డుల దురాచారానికి గట్టిదెబ్బే కొట్టింది. పైగా గతంలో ఎవార్డులు పొందినవాళ్ళు వాటిని మిస్‌యూజ్ చేసుకుని వుంటే చర్యలు తీసుకుంటానంది. ఎవడు చెయ్యలేదు గనుక మిస్యూజ్! అందరూ చేశారు. పద్మశ్రీలు పొందినవాళ్ళు వాటివిలువను పోగొట్టారు. భారత ప్రభుత్వాన్ని యీసందర్భంగా శతధా అభినందిస్తున్నాము.

* * *



అయ్యగారు ఆఫీసుకు వెళ్ళాక అద్దెకున్న బ్రహ్మచారికి యీపోజు లభిస్తూవుంటుంది మద్రాసులోని కొన్ని పెద్దకొంపల్లో. సాధారణంగా బాగా డబ్బున్న బ్రహ్మచారికి మాత్రమే భాగాలు అద్దెకిస్తారు కొందరయ్యంగార్లు! ఆ తర్వాతనే లేచిపోతాయి మేడమీద మేడలు! ప్రక్కన ఔట్‌హౌస్‌లూ అడవిరాణిలో అలనాటి కె. ఆర్. విజయ పోజిది!



కొస్తంత చనువి స్నేహాలు అర్జంటుగా తొందర పడిపోవడం మగస్వభావం. ఆడది మొదట చూస్తుంది. అభిమానిస్తుంది. తర్వాత చనువిస్తుంది. ఆ చనువు నమ్మకంగా మారాలి. నమ్మకం కోరికలోకి దిగాలి. ఇదంతా ఒక పెర్‌ఫెక్ట్ ప్రోసెస్. ఈ ప్రోసెస్ తెలియకుండా తొందరపడితే కథ అడ్డం తిరుగుతుంది! 'అడవిరాణి' లోఒక దృశ్యమిది!

ఎడిటోరియల్

నానాటికీ చచ్చిపోతున్న తెలుగు సినిమాలు

సెక్సుకు చెందిన ఆకర్షణలు ప్రతి వయస్సున్న ఆడపిల్లలోనూ వుంటాయి. ఒక్క సినిమా తారలో మాత్రమేవుండవు. ఎర్రగా బుర్రగా వుంటేనే సెక్సీగా వుండదు. నల్లగా వున్నా ఆకర్షణలు కులుకుతుంది ఆడపిల్ల. ముఖం చంద్రబింబంలాగే వుండనవసరంలేదు ఆకర్షప్రతి పిల్లలోనూ. ఇంత ఎత్తు వుంటేనే సెక్సీగా వుంటుందన్న కొత్త లేవీలేవు. పొట్టిగా గూటంలా వుండేపిల్లకూడా ఓ ఆట పట్టించగలదు చూసే ప్రతిమగవాణ్ణీ. వెనుక ఎత్తులూ ముందు ఎత్తులూ ఏవీ కూడా లేని ఒక్కొక్క ఆడపిల్ల ఎందుకో ఎక్కడో ఆకట్టేసుకుంటుంది మగవాణ్ణి. మగవాడు ఆజానుబాహుడుగా వుంటేనే అందగాడు అన్నదికూడా లేదు. ఒళ్ళంతా బొచ్చుపెంచుకుంటే ప్రత్యేకమైన ఆకర్షణలు పెరగవు. మగవాడి అందం నూటికి డబ్బయ్‌వంతులు 'మగతనం'లో (మేన్లీనెస్) మాత్రమే వుంటుంది. తక్కిన ముప్ఫయ్‌వంతుల ఆకర్షణా మరెక్కడో జతపడుతుంది.

హీరో అంటే యిలాగే వుండాలనీ హీరోయిన్ వుంటే అలాగే వుండాలనీ లెక్కలేవో పాతుకుపోయి ఫిలిం పరిశ్రమ తనమతాను నాశనంచేసుకుంటోంది. గుమ్మడి నటించవలసిన వేషమైనా సరే ఆడహీరో పాత్ర అయితేచాలు శోభన్‌బాబే వచ్చి కొస్తాడు! అంతకంటె స్టార్‌వేల్యూ గలవాడు గనుక అక్కినేని మరింత భాసిస్తాడు! ఈ మూఢనమ్మకాలూ మూర్ఖత్వాలూ లేదిప్పటి సినిమాల్లో. హీరో అక్కినేని అయితే హీరోయిన్ ఎవరుండాలి — ముమ్మాటికీ వాణిశ్రీ వుండాలి. లేదా మరో గిణిశ్రీ! కథ కంచికీ పాత్రలు పెంటకీ కొట్టుకుపోయి ఏకథ చూసినా ఆ అక్కినేనీ ఆవాణిశ్రీయే కనిపిస్తున్నారు రామరాను. వీరిద్దరి విషయమే కాదు అందరి విషయంలోనూ యింతే! మొనాటనీ పెరిగిపోయింది!

రేప్ అనే ఘట్టానికి ఆడదాని అందమే ప్రధానం కాదెప్పుడూ. మగవాడి ఉద్రేకం ముఖ్య భాగమౌతుంది. రేప్ కాబడ్డ సమాజంలోని ఆడవాళ్ళందరూ అందగత్తెలు కారు మగవాడి "అవసరం" కూడా రేప్‌కి ప్రధానమైన రీజను! అది పరిగణించడం లేదిప్పుడు మగతనం కొరవడ్డ మన రేప్ డైరెక్టర్లు! ఎంతసేపూ రేప్‌కు గురికాబడుతున్న ఆడపిల్ల అంగాంగాల మీదకూ చిరిగిపోతున్న బ్లౌజుమీదకూ అటూ యిటూ పాకి బరువుగా వాలిపోయే లూజులూజైపోయిన వక్షోజాలమీదకూ చీర చెదిరిపోతున్న కాళ్ళ మొదళ్ళ మీదకూ కెమెరా పోతుందే తప్ప మగవాడి వుద్రేకం మీదకుగాని ఉఛ్వాస మహోద్రిక్తతనుగాని మరచిపోతుంది! మగ ప్రేక్షకులకు ఆడదాన్ని చూపిస్తే సరిపోతుందా? ఆడప్రేక్షకులకు 'మగతనాన్ని' చూపించి నప్పుడే కదా మరింత 'పొగరు' పుడుతుంది కథకు!

కాగా కథలోనూ పాత్రల్లోనూ నటీనటుల ఎన్నికలోనూ సంఘటనల సృష్టిలోనూ సహజత్వం తొణికసలాడే కథలొచ్చినప్పుడే నిర్మాతలు బాగుంటారు. బాక్సాఫీసులు బట్ట కట్టుకుంటాయి. అంతవరకూ యింతే! —ఎడిటర్

జమునకు లక్ష్మీకాంత లేఖ

నమస్కారములు సోదరీ,

ఇటీవల మీరు సినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులైన శ్రీ ప్రభాకరరెడ్డిగారికిచ్చిన సమాధానంలో నా పేరుకూడా ప్రస్తావనలోకి రావడంవల్ల మీకీలేఖ రాయవలసి వచ్చింది

లోగడనేను మిమ్మలను కలుసుకున్న సందర్భంలో నా యొక్క దీనపరిస్థితులు విని తెలుగుసినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ట్రస్టువారికి నా పరిస్థితి చెప్పినట్లూ, ఆ ప్రముఖులెవరూ నా విషయం పట్టించుకోనట్లూ, అందువల్ల తామే ఒక ట్రస్టును ప్రారంభించాలనే అభిప్రాయానికివచ్చి ట్రస్టును ప్రారంభించినట్లూ వివరించారు.

కాని తెలుగుసినీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ట్రస్ట్‌వారు ఉదారంగా ప్రతి నెలా నా పోషణ నిమిత్తం 150 రూ॥ చొప్పున ఇస్తున్నారనే విషయాన్ని, మీకుగత డిశంబరులోనే తెలియజేశాను. మీరు చేసిన ప్రకటనకు చాలా

ఎడిటర్స్ మెయిల్



పెళ్ళి అన్న తర్వాత పిల్ల గుణగణాలు ముఖ్యం పరువున్న పెళ్ళి కొడుక్కి. తక్కిన సుఖాలకు సుందరాంగులెందరో వుంటారు. హిపోక్రాట్స్ దానికి "కళా హృదయం"అనీ "రసికత" అనీ కాకమ్మ కధలు నిర్వచిస్తారు. మొగుడు మరో మగువతో మురుస్తుంటే మరొకడు ధారాళంగా ప్రవేసిస్తాడు అర్ధాంగి అంత బంధంలోకి! సరిగ్గా అలాటి కదే ఒకటి చెబుతారు మనకి అక్కినేనీ వాణిశ్రీ "రాజా రమేష్" చిత్రంలో!

బొమ్మ వెంకటయ్య—వరంగల్

వర్ధమాననటి పల్లవిపై మీ అభిప్రాయం?

ఎప్పుడో స్టిల్ వేసుంటాను. రైటప్ రాసుంటాను. అంతే తప్ప ఆర్ధిక స్థితి అంతగాలేని నిర్మాతలకు తెలిసిన అర్హతలు కూడా మనకు తెలియడం లేదిప్పుడు. సరాసరి స్ట్రెయిట్ బుకింగ్స్! అర్హతలు తెలియనప్పుడు అభిప్రాయాలు దేనికి?

చాణుక్య చంద్రగుప్త సమీక్ష మీరే స్వయంగా రాస్తారని ఆశించ వచ్చునా?

నేనే రాస్తాను ఆయన చూపిస్తే!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

మగవాడికి విల్‌పవర్ ఎక్కువా? ఆడదానికి విల్‌పవర్ ఎక్కువా?

విశ్వామిత్రుకంతటి వాడి విల్ పవర్ మేనక ఊరు భారాల మధ్య ఉస్సురని నిట్టూర్చి పడుకుంది. దేవుడి గుడికి వెళ్ళడం మానేశాను నా ముందు ప్రదక్షిణాలు చుట్టే సుందరాంగుల వెనక ఎత్తుబా వెడల్పులూ చూసి చూసి నిగ్రహించుకోలేక!!

మా మేష్టారి భార్య ఒకామెవుంది. చక్కగా నాజూగ్గా పొడుగ్గా మంచి రంగుతో పాతికేళ్ళ వయస్సుతో కలకలా నవ్వుతూ కుర్రాళ్ళనందర్నీ కుత కుత లాడించి పారేస్తోంది. ఎవరికీ ధైర్యంలేక పోయింది. చివరికో రోజున యిరవై ఏళ్ళ వయస్సుతో కండలు తిరిగిన ఓ కుర్రాణ్ణి కాజేసి కూర్చుందామె. కట్టుకున్న భర్తను అంత అన్యాయం చెయ్యవచ్చునా?

చెయ్యకూడదు. నిజమే. కాని కొంప అంటుకుంటే ఆర్పడానికి నీళ్ళుపోస్తాం. నీళ్ళకే నిప్పంటుకుంటే?! దాన్నే బడబాగ్ని అంటాం. అది రగిలిన తర్వాత ఎవరు చెయ్యగలిగింది ఏదీలేదు! సృష్టి వైపరీత్యాలు ఎన్నో వున్నాయి!!

మీరు సర్వోదయ మతంలో చేరకూడదూ? యీ జనతా హయాంలో ఎక్కడయినా దక్కేది ఓ గవర్నరు పోస్టు?

ఉన్నట్టుండి మళ్ళీ జయప్రకాష్ విజృంభిస్తాడని గాని ఇందిరాగాంధీ పతనాన్ని చూస్తామనిగాని కలగన్నామా? కనివుంటే ఎప్పుడో పోయివుండేవాణ్ణి బీహారుకు ఉద్యమంలో ఊరేగడానికి! గవర్నరు పోస్టు దేవుడెరుగు-చక్కగా ఓ పిల్లనిచ్చి పెళ్ళయినా చేసుండేవాడు నాకో గొప్ప మామగార్ని దక్కించి!!

జయప్రకాష్ తన మీద తను సినిమాలు తీయించుకుంటున్నాడు. స్వయంగా చూసుకుని ఆనందిస్తున్నాడు! కామెంట్ ప్లీజ్!?

మొన్నటి దాకా ఎవడు తీసిచచ్చాడు గనుక ఆయన్ను గురించి! అవకాశం వచ్చినప్పుడు అనుభవించి తీరాల్సిందే! మన జాతి పైనున్నవాణ్ణి రెస్టుగా పడుకోనివ్వదు! కాకాపట్టి చంపేస్తూనే వుంటుంది!

చందు—వేల్పూరు

వాణిశ్రీ లక్ష్మి గొప్ప నటీమణులే. యీ యిద్దర్లో సహజనటి ఎవరంటారు!

ముమ్మాటికీ లక్ష్మి. భారతదేశపు సహజ నటీమణుల్లో ప్రధమ స్థానం ఆమెదే రాగా పోగా అందచందాల ముందూ సౌష్టవాలు కులికే ఆ కమ్మని పొడుగు ముందూ 'నటనా ప్రతిభ' అన్నది వెనకబడిపోతోంది! వాణిశ్రీది అందచందాలు లేని 'నటన. కాగా నటన డామినేటింగ్‌గా కనిపిస్తుంది!

అంతరాత్మ ఎప్పుడు హతమై కూర్చుంటుంది?

దెబ్బ మీద దెబ్బ తగిలినప్పుడు. మనస్సు మన అధికారంలోంచి తప్పించుకుని మనకో గుడ్ బై కొట్టేసి దానిష్ట మొచ్చిన దార్ని అది పోవాలనుకున్నప్పుడు!

కురుక్షేత్రం స్టిల్స్‌లో రాజబాబును చూసినట్టు గుర్తు. చిత్రంలో లేడు. ఏమైపోయినట్టు?

కట్ చేసి పారేసి పేమెంట్ యివ్వలేం పొమ్మన్నారట తీసిన భాగాలు కధకు అతకలేదనుకుని!

చంద్రుడితో సరదాలు తీర్చుకున్న తార పతివ్రత ఎలా అయినట్టు?

గొప్పవాళ్ళ తప్పులు బురదలో పుట్టి పైకొచ్చిన తామర పువ్వుల్లాటివి. కళంకం అంటదు. వుండదు!

అప్పిచ్చే ఆడది ఒళ్ళిచ్చేఆడది యీ యిద్దర్లో ఎవర్ని లైక్ చేస్తారు మీరు?

అప్పిచ్చేదాన్ని. జేబులో డబ్బుంటే ఒళ్ళిచ్చే రంభకు లక్షమంది. అప్పూ ఒళ్ళూ కూడా యిస్తానన్నది దొరికితే మరీ మంచిది. సులువుగా ఎగ్గొట్టచ్చు అప్పు!

మనస్సును అదుపులో వుంచుకోగలిగితే వయస్సు మరి కొంత కాలం "బిగి"గా నిలబడుతుంది. ఏమంటారు?

అదుపులో వుంచుకోవడం అన్నది అసంభవం. వుంచుకుంటున్నామన్న భ్రమలో సృష్టిశక్తిని తట్టుకోలేక బాత్‌రూముల్లో హాట్ వాటర్‌తో పోగొట్టుకుంటున్నారు అనేక మంది. ఏ వయస్సుకు 'అది' తీరని తనువు తనువు కాదు యినప కడ్డీ. తుప్పట్టి చస్తుంది కొన్నాళ్ళకి!

ఏది శాశ్వతం?

అనుభవాల సుందర స్మృతి!

"మంచి పనికత్తె" అన్న పేరు ఎలా వస్తుంది? నేనడిగింది సినీ ఫీల్డు విషయంలో?

ఒత్తిడిగా పని జరుగుతుంటే మధ్యలో ఆపు చేసి నావేషం సంగతేమిటి? మాటెంగెప్పుడు అని అడగనిది! అడిగిందా సగం చస్తుంది పని!!

పల్చని పరికిణీ ఆపైన ఎదురుగాలి అంటూ వుంటారు మీరు. అంటే ఏమిటని సరిగ్గా అలాగే నడిచి వెడుతున్న ఓ బూరి బుగ్గలదాన్ని నిలేసి అడగ్గా కాస్త సిగ్గుపడి "....ఛా! .... పాడు"అంది బొంగరంలా గిరుక్కున తిరిగి. అంటే అర్ధం ఏమిటి?

ఓపికుంటే "రాపాడ" మని! గిరుక్కున బొంగరంలా తిరిగిందన్నారు. పిండి రుబ్బుడుకు అలవాటు పడుంటుంది బాగా! "రాపాడు"లో 'రా' వినిపించి వుండదు మీకు. మరోసారి అడగండి!!

హాస్యనటి మీనాకుమారి ఏమైపోయినట్టు?

ఏడాది క్రితం ఓ రాత్రి వచ్చింది మాంచి మందుమూడ్‌లో నేనుండగా. వాకు లేకుండా చేసి చక్కాపోయింది చివరికి. సోఫా ఆరంగుళాలు అడుక్కి దిగిపోయింది గబుక్కున కూర్చోగానే. తర్వాత మళ్ళీ కనబడలేదు!!

ఎల్. చంద్రమౌళి—గుంటూరు

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికకు పదికోట్లు అప్పుందట. మీ కామెంట్?

అప్పుండాలి. అప్పులేని జీవితంలో స్వారస్యం సున్న. అప్పులేనివాడింటికి ఎప్పుడూ రాడెవడూ. అప్పున్నవాణ్ణి అప్పిచ్చినవాళ్ళు సదా కాపాడుకుంటూ వుంటారు తుమ్మొచ్చినా దగ్గొచ్చినా చటుక్కున పరుగెత్తుకొస్తూ. నాకూ వున్నాయి పదివేలదాకా అప్పులు. వచ్చే పోయే వాళ్ళందర్నీ చూసి "ఎంత పలుకుబడి" అనుకుంటున్నారు పక్కింటి వాళ్ళూ ఎదురింటి వాళ్ళూ! కాగా పక్కింట్లోనూ ఎదురింట్లోనూ కూడా పుడుతోంది యిప్పు డప్పు!!

ఎన్నికల్లో సంజీవరెడ్డిగార్ని ఎన్నో తిట్టారు జలగం వెంగళరావుగారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో దిగీదిగగానే ఘన

ఎడిటర్స్ మెయిల్

స్వాగతం పలుకుతున్నారు. ఏమిటీ విచిత్రం ?

రాటుదేరి కాయకాచి పోయిన రవణులకూ రాజకీయాలకూ సిగ్గుండదు!

అన్ని పత్రికలూ తెగ గోలపెట్టేస్తున్నాయి ఫిలిం పరిశ్రమమీద ప్రభుత్వం కొత్తగా విధించిన కొత్త పన్నుల్ని గురించి. మీరు మౌనం వహించారేమిటి ?

కుక్క చేసే పని కుక్క చెయ్యాలి. గాడిద చేసే పని గాడిద చెయ్యాలి నాకేమిటి ఖర్మ—నాదేం పోయింది గనుక? ఏ కొద్దిమందో ఫ్రెండ్స్ తప్ప యీ యిండస్ట్రీ నన్నెప్పుడూ పోషించలేదు నాపాఠకులు తప్ప!

పట్టుమని పది చిత్రాల్లో కూడా పని చెయ్యక పోయినా సంగీతకు ఓ కారూ ఓ పెద్ద బంగళా వున్నాయట!?

కోడంబాకం ఓవర్ బ్రిడ్జి దగ్గరున్న పెద్ద పెద్ద బిల్డింగులన్నీ రాజశ్రీవే. హైదరాబాద్ లోకొన్ని బెంగుళూరులో కొన్ని కూడా వున్నాయట. రాజశ్రీ దాకా ఎందుకు—నాలుగేళ్ళక్రితం నేను వలభై రూపాయలిస్తే యింటి అద్దె కట్టిన కనకలక్ష్మి రెండంతస్తుల బంగళా కట్టుకుని రెండు లక్షలప్పిచ్చిందో పైనాన్సర్ కి. "కష్టపడి" సంపాదించుకుంటారు జీవితాలు బాగుండాలనుకునే వాళ్ళు!

వేల్పుల అంజయ్య—నిజామాబాద్

కొన్నిదేశాల్లో వ్యభిచారానికి లైసెన్సులిచ్చి ఆదాయంమీద పన్ను వసూలు చేస్తున్నాయట ప్రభుత్వాలు. మన ప్రభుత్వం కూడా ఎందుకు చెయ్యకూడదు అలా ?

మన దేశంలో వ్యభిచారం చేస్తున్నదెవరు గనుక ? పతివ్రతలకూ ఏక పత్నీవ్రతులకూ మద్యపాన నిషేధ వాదులకూ స్వమూత్ర స్వీకరణసిద్ధాంతులకూ అనాదిగా ప్రశిద్ధి మనదేశం! తప్పు తప్పు!!

సి. వి. చలపతిరావు—గుడివాడ

మట్టిలో మాణిక్యాలుంటాయట. మీకెప్పుడైనా దొరికాయా ?

మట్టిలో ఎప్పుడూ దొరకలేదు. ఓ ఉంగరం మాత్రం దొరికిందొకనాకు తెలిసిన మాణిక్యంలో !

కె. ఎస్. రావు—రాజోలు

సత్యవాక్పరి పాలనలో ముందుగా శ్రీరామ చంద్రుణ్ణే చెబుతారు. అలాటి సత్య వాక్పరిపాలకులకు కరువై పోయింది దేశమీనాడు. మనదేశం బాగుపడేదెప్పుడు?

దేశం బాగుపడలంటే ప్రొహిబిషన్ న్యూసెన్సు మానెయ్యాలి మనపెద్దలు. మందు కొట్టే ఏ దేశమూ ఎప్పుడూ అబద్ధాలాడదు. మందు మహిమ తెలియని ముదుసళ్ళు కనీసపు 'నిజాయితీ' కూడా లేకుండా చేసేస్తున్నారు దేశానికి!



కృష్ణ స్టిల్ ఫొటోగ్రాఫరుకి చక్కటి పోజిచ్చాడు. జయప్రద ముఖంలో ఆగడికీ పానుపుకీ చెందిన భావాలు యేమీ లేవు. ఇద్దరూ సీనులో లీనమైపుంటే వర్ణనకు అవకాశం వుండేది త్రిమూర్తి ప్రొడక్షన్ వారి నెం 4 లో నాయికా నాయకులు ఫలానా అని తెలుసుకుందుకు మాత్రమే పనికివస్తుందీ దృశ్యం! నిర్మాతలు మన్నించాలి!!

యాదవులు త్రాగుబోతులు. కృష్ణుడు తిరుగుబోతు. అతడు చెప్పింది గీత! అంతా తలతిక్కగా లేదూ తల్చుకుంటే!?

అందుకే ఇప్పుడు మనం చెప్పే సెక్సు మాటలూ మందుమజాలూ కొన్నేళ్ళు పోతే 'గీత' లౌతాయి! చెప్పిన వెంటనే దేన్నీ ఒప్పుకోదు ప్రజ! జీవనడానికి టైమ్ పడుతుంది!

కె. సుధాకర్—తాళ్ళపాలెం

ఈ కాలపు యువతీ యువకుల వేషాల్ని చూస్తుంటే ఎవరు యువతో ఎవరు యువకుడో తెలియడంలేదు. పోనీ కనీసం ఎత్తుల్ని బట్టి తెలుసుకుందామంటే అవీ ఒక్కలాగే వుంటున్నాయి. ఏమిటి కారణం ?

అదో ఫాషన్ గా భావించి యిప్పటి యువతులు వెనకలూ ముందులూ ఎదక్కుండా చూసుకుంటున్నారు. కొంత మంది ముందుల్ని మరీ బిగించి పారేస్తున్నారు. దాని మీద ఒక షర్టు వేసుకుంటే కుర్రాళ్ళాగే కనిపిస్తుంది. అది సహజం. మరో విశేషంకూడా లేకపోలేదు. కొంత మందికి మామూలుగా వుండే చోట కాకుండా రెండించిలు క్రిందకు మొలుస్తున్నాయిప్పుడు. గుండెల క్రింద పొట్టకి చెందిన పల్లంలోకి 'ఫేడౌట్' అయిపోతున్నాయి. అయినా మరీ మీ వూహ తప్పితే అంతోయింతో లేనిది ఎవ త్తీవుండదు! చూడగానే ఆడో మగో తెలియాలంటే ఏం చెయ్యాలో చిన్న చిట్కా చెప్పగలనా!

పిల్చి "మిష్టర్ టైమెంత?" అని అడగండి మీ టైమ్ రిపేరులో వున్నట్టు పోజు ఒకటి పారేసి. ఆడదైతే అలా పిల్చినందుకు కోపంగా చూస్తుంది. మగాడయితే టైమ్ చెబుతాడు. ఆడదే కోపంగా చూస్తే మీరు ఏవగింపు ప్రదర్శించండి. మర్నాడు కనిపిస్తుంది ముచ్చటగా రంభలా తయారై. పరస్పరం 'అర్థం' అన్నది సాధారణంగా 'అపార్థం' లోంచే పుట్టుకొస్తుంది!

అడవిరాముడులో జయప్రద ముద్దొచ్చేలా వుంది. కొన్ని చిత్రాల్లో ఆ మాత్రం అందంగా కూడా కనబడదు. ఎందుచేత?

పొడుగ్గా నాజూగ్గా సన్నంగా వుండే ఆడపిల్లలు అప్పుడప్పుడు అక్కడక్కడ ఏదో "కోణం" లోంచి ఆకర్షణలు కులక్కపోరు. అదీగాక అప్పుడప్పుడు ఆడపిల్ల నిష్కల్మషంగా హాయిగా నవ్వుతుంది. ఆ నవ్వులో కనిపించే సెక్సును విగ్రహానికి ఆపాదించుకుంటాడుమగవాడు. జయప్రద నవ్వినప్పుడు సుందరంగా వుంటుంది.ఆదేదో పసిగట్టి వుంటాడు ఆ దర్శకుడు!

జి. నరసింహారావు—విజయవాడ

శతకోటి లింగాల్లో మీరు ఒక బోడి లింగం. జనతావాళ్ళకి మీ పట్ల కృతజ్ఞత లేదంటారేమిటి ? ఒకప్పుడు మీరు వాణిశ్రీని సమర్థిస్తే యిప్పుడు మీరు రాసే ప్రతిరాతకూ ఆమె చంకలు గుద్దుకుంటు తిరగాలా! తొంభై వేలు పెట్టి ఇందిరాగాంధీ జయప్రకాష్ కు డయాలిసిస్ మిషన్ కొనియిస్తే ఆనందంతో చంకలు గుద్దుకుని స్వీకరించాడా నాకొద్దు పొమ్మన్నాడు గాని! అదీ వ్యక్తిత్వమంటే.... కాదంటారా ?

పాపం, జయప్రకాష్ ముందు ముచ్చటగా స్వీకరించాడా బహుమానాన్ని! తర్వాత నలుగురూ ఛీకొట్టివుంటారు, ప్లేటు మార్చి వారం తర్వాత ఒద్దు పొమ్మన్నాడు అలాటి వ్యక్తిత్వం మనకొద్దు. తను దేశం కోసం చేసిన 'త్యాగాలకు' ఫలితంగా పంపిస్తున్నాడుగా తన ముసలి వాళ్ళనందర్నీ పెద్ద పెద్ద అధికార స్థానాల్లోకి! ఏదో ఒక బోడిలింగం ఏదో చేస్తేనే ఎందుకూ చెందని పాడులింగాలు కొన్ని పూజలందుకుంటున్నాయి. అది మరువరాదు!

కుల్ దీప్ నయ్యర్ విమర్శలు చూడండి ఎంత చక్కగా వుంటాయో?

అన్ని అబద్ధాలూ ఆత్మస్తుతీ నావల్ల కాదు. మీరు అవే చదువుకోండి అతడితోపాటు మీరు కూడా ఆత్మవంచన చేసుకుంటూ !

వల్లూరి నారాయణరావు—యానాం

ఎదురీత సందర్భంగా నటుడు పద్మనాభం

(తరువాయి 11 వ పేజీలో)

ఎడిటర్కు మెయిల్

ఎస్. ఆర్. స్వామి—రాజమండ్రి

తెగవర్ణిస్తారుగాని నిజానికి ఆడదానిలో ఆకర్షణ ఎక్కడుంటుంది చెప్పండి?

మనసారా నిండుగా కలకలా నవ్వే పెదవుల్లో. పళ్ళు బాగుండకపోయినా ఆకర్షిస్తాయి కొన్ని నవ్వుముఖాలు కృష్ణకుమారిలా!

తనకు అందాలు ఫలానాచోట గూడుకట్టుకున్నాయన్నది స్త్రీ ఎప్పుడు గుర్తిస్తుంది?

అందరూ తనలో ఎక్కడ చూస్తారో అక్కడన్నది యీజీగా గుర్తిస్తుంది. కె. ఆర్. విజయ పనిగట్టుకుని నవ్వుతుంది తన పలువరసలో అందాల్నే పలువురూచూస్తారు గనుక. కృష్ణకుమారి వెనుకఎత్తుల్ని అడుగడుగునా రెండు చేతులతోనూ సాపుచేసుకునేది అవి అంత అందమైనవి అవి అందరూ గుర్తించారుకనుక! సుశీల అని ఓ నల్లపిల్ల స్నేహితురాలుండేది నాకు— ఆమెకు తెలియకుండానే ఆ పైట కాస్తజారిపోతూవుండేదినున్నగా బలమైన మొదళ్ళు బాహాటంగా బైట పడేలా!!

హీరోహీరోయిన్లకు నిజంగా శారీరకాను బంధాలుంటాయా?

కొందరి కొందరికి. వాళ్ళూ మనుషులేగా? రాగాపోగా చేస్తున్న హీరోలు కొందరు నటనవరకే పరిమిత మౌతాను ఎదుటివారి ఆరోగ్యాలమీదా నడవడికలమీదా నమ్మకం సడలి!

హిందీతారల్లా మననటీనటులు సెక్సుకథలకు చెందిన నిజజీవితాల్ని ఒప్పుకోరెందువల్ల?

చెంబుడు నీళ్ళతో పోయేదానికి చెప్పుకోవడందేనికని!

చాలామంది హీరోలమీద ఆడవాళ్ళకు చెందిన అనేకరకాల కథలు విన్నాం. అక్కినేని గురించీ కృష్ణగురించీ అంతగా వినబడక పోవడానికి కారణం?

అక్కినేని అందరికంటే శృంగార పురుషుడు. గోపాలకృష్ణుడు. ఎవరేనా అడిగినా రాసినా "అవును! ఏమిట్టి?" అంటాడు ముఖంమీద! యింక రాసుకుని ఏబజారెక్కించగలం?! కృష్ణ సంగతంటారా—ఎలా ఎప్పుడు ఏ కారణంగా లొంగాడోగాని ఒక్క విజయనిర్మల దగ్గరే జారిపోయాడు! ఎంత పరిచయమున్న దాన్నైనా కన్నెత్తిచూడడు. నమస్కారానికి రిసిప్రొకేషన్ కూడా తలెత్తి యివ్వడు! అదేమంట కొందరాడవాళ్ళకి అతడంటే! మహాపిరికి!!

నా దృష్టిలో సమున్నత సౌష్టవాల సుందరాంగి ఒక్క విజయలలిత. ఏమంటారు?

వయస్సుకి కండలూ బుగ్గలూ గొప్పగా జతపడ్డాయి. అలవాటైపోయిన వేంప్ లుక్ తగ్గించుకో కలిగితే, నిర్మాతలెవరైనా సాహసించి కడుకమ్మని కథలో ఎంగేజ్ చెయ్యగలిగితే యిప్పటికీ మించిపోలేదు. మనహీరోయిన్లందరికంటె ప్రముఖ హీరోయిను కాకపోదు!



ఎదురుగా కూర్చున్న కుర్రాడు ధైర్యంచేసి కన్నుగీటితే చొరవున్న ఆడపిల్ల యిలాగే వెక్కిరింపుగా ఓచూపు చూసేసి కర్టెన్ మూసేసి గోడపక్కకి తప్పుకుంటుంది. కూర్చున్న కుర్రాడు చర్రున లోపలకు దూరాక ఆకష్టం గోడపడుతుందా నేల భరిస్తుందా అన్నది వేరుప్రశ్న! గోడాకాదు నేలాకాదు అంటూ నిర్మాతలింకోదారి చూపిస్తారేమో ఉమాలక్ష్మి కంబైన్స్ ప్రొడక్షన్! లోచూద్దాం!

అలనాడు మీరు విజయలలిత అక్క విజయనుగురించి తెగమోజు పడేవారు. ఇప్పుడెందుకు మానేశారు?

మోజుపడ్డానికి అవకాశాలన్నీ కట్ చేసి పారేసింది ఆ రోజుల్లో. ఇప్పుడు అంతకంటె కుర్రపిల్లలూ అందగత్తెలూ చాలామంది వచ్చేశారు. షార్టుకట్స్ కొన్ని దొరికిపోయాయి మనకి

ఎన్. బాబ్జీ—మల్లాం

ఒక ఫుల్ బాటిల్ ముందుపెట్టి ఫుల్ బాటిల్ లాటి పిటపిటలాడేపిల్ల ఒకతె నగ్నంగా మీముందు నించుంటే మీరేంచేస్తారు?

యీ బాటిల్ను ఆ బాటిలుమీద ముక్క చెక్కలుగా బద్దలుకొట్టి సిగ్గుతో బ్రతకమనిచెప్పి చక్కాపోతాను!!

ఒకరోజున ఒక అందమైన సుందరాంగి తగిలింది. అంతా అయిపోయాక గుర్తించాను ఆమెకో పసుపుతాడు వుందని! పాపంకదూ?

పాపమేమరి పసుపుతాడుది!!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైద్రాబాద్

స్నేహం కథానాయకి మాధవి హీరోలతో సహా అందర్నీ కూడా "భాయ్‌సాబ్" అని పిలుస్తుందట. కారణం? ఆమె తెలుగుది కాదా?

తెలుగుదే. హిందీ చిత్రాలు కొన్ని వచ్చి వుండచ్చు. లేకపోతే వచ్చేస్తాయని ఎక్స్పెక్ట్‌చేస్తూ అందుకు చెందిన "కృష"లో వుండి వుండచ్చు!

ఎన్. టి. ఆర్. తో నాకు ఏ గొడవలూ లేవు. నేనెప్పుడూ వారిని ఆరాధిస్తాను. వారెప్పుడూ నన్ను అభిమానిస్తారు అన్నాడు కృష్ణ ఒక వార పత్రికలో జవాబిస్తూ. చేవ చచ్చి రాజీకొచ్చాడా మీ కృష్ణ?

వాళ్ళూ వాళ్ళూ ఒకటి. మధ్యలో మనకెందుకు దురద! నేను నా జన్మలో యింకెప్పుడూ కృష్ణ చిత్రాల్లో నటించనని ఎక్కడైనా అన్నారు గనుకనా ఆ రామారావుగారు? ఏది జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు!!

"నా కథానాయికల కథలు" కూడా అయిపోయాయి శోభన్‌బాబుకు. వరుస ఫ్లాపుల తర్వాత మళ్ళీ పుంజుకునే మార్గమేదైనా వుందా?

మల్లిపువ్వో ఉల్లిపువ్వో ఏదో ఒకటి ఏదో రోజున హిట్ కాకపోతుందా! ఒక్క చిత్రం హిట్ అయాక పది ఫ్లాపులొచ్చినా బాధలేదు హీరోలకి. ఆ పేరుతో బ్రతికేస్తారు మరో రెండేళ్ళు హాయిగా. ఆమర్దా పడకండి అనవసరంగా!

బాలసుబ్రహ్మణ్యం పొలిటిక్స్ విపరీతంగా ప్లే చేస్తున్నాడట?

ఏసీజన్లో ఏది చేస్తే బాగుంటుందో అది చెయ్యాలి. ఇది జనతా ఫ్రీడమ్ సీజను. పొలిటిక్స్ తెలియనివాడు పరిశ్రమకు పనికిరాడు!

స్వామి, హరి—పుంగనూరు

మహిళ లోచూశాను. జయసుధ స్వయంగా కూరగాయల మార్కెట్టుకి వెడుతుందా?

షావుకారు జానకి వెడుతుంది. ఆవిడేది చేస్తే అది ఫాషన్ యిప్పుడు మన తారలకు!

శ్రీరామ్మూర్తి—రాజమండ్రి

కత్తీ సారా త్రాగి ఢిల్లీలో పాతిక మంది చచ్చారు. కామెంట్ ప్లీజ్!

ఎమర్జన్సీ పేరుతో ఇందిర కొందర్ని చంపితే ప్రజాస్వామ్యం పేరుతో జనతా కొందర్నైనా చంపద్దా జనాభా తగ్గాలంటే!!

రాజా రమేష్ చూశారా?

చూశాను గాని దానికి "సన్యాసిరాజా" టైటిలే సరిపోతుంది. రాజా రమేష్ సగంలోనే చచ్చిపోయాడు!

రాజారమేష్‌లో జగ్గయ్య రాజారమేష్ భార్య వాణిశ్రీకి మత్తుమందేదో యిచ్చి చెరుస్తాడు. తర్వాత కోపం వచ్చిన వాణిశ్రీ జగ్గయ్యను లాలనగా దగ్గరకు చేరదీసి ధవాలున ఒక్కపోటు పొడిచి చంపి పారెయ్యవచ్చునుగా?

కథ చచ్చిపోదూ?!

రాజా రమేష్‌లో అక్రమాలు జరిపిన దుర్మార్గుడు జగ్గయ్యను ఆ వూరి ప్రజలే చుట్టు ముట్టి చంపి పారేస్తారు ప్రజాశక్తి పేరుతో! లా అండ్ ఆర్డర్ అనేదీ పోలీసులనేవాళ్ళూ లేరా?

వుంటారు. కాని వాళ్ళు మననిర్మాతలూ కథకులూ దర్శకులూ రమ్మంటే తప్ప రారు! "ప్రజాశక్తి" అనేది కమ్యూనిష్టు పదం. వాళ్ళేది చేసినా "ప్రజల పేరుతోనే" చేస్తారు. లా, ఆర్డరూ వుండవు!

మగవాడు పెళ్ళాన్ని యింట్లో ఒదిలేసి మరో కొంపలకు పోతుంటే మరోమగవాడు యీ పెళ్ళాంకోసం వచ్చిపోతుంటే తప్పేముంది? వాణిశ్రీ ఎందుకంత విలవిల్లాడిపోతుంది జగ్గయ్య ఏదో చేశాడని రాజా రమేష్‌లో?

మత్తులో ఏంజరిగిపోతోందో తెలియలేదామెకు. తెలిసిన తర్వాత తను "తప్పు"లో పడిపోయానని గుర్తిం

(తరువాయి 10 వ పేజీలో)



కన్నుతీరు చూస్తే ఊదిపారేస్తున్న ఛాలంజ్ గమనిస్తే యీపిల్ల ఎవరో గాని మామూలు పిల్ల కాదన్నది స్పష్టమౌతోంది. సరిగ్గా యిలాటి పోజిచ్చిన పిల్లనే పట్టుకున్నాడొక రోజున ఒక ఇన్‌స్పెక్టరు. ఇలాగే ఊది పారేసింద తడి ఉద్యోగాన్ని పై ఉద్యోగికి 'పరమ పదం' చూపించి! వాణిశ్రీ కారణంగా ఎవడి కొంపకి మూడిందన్నది ఉమాలక్ష్మీ కంబైన్స్ వారి ప్రొడక్షన్ నెం. 1 లో తెలుస్తుంది!

షావుకారు జానకికి సొంత స్మగ్లింగ్ బోట్సు చేపల వ్యాపారంలో లాభం రోజూ రెండువేలు అయినా అవి 'నావికావు ఆయనవి' అంది జానకి

స్మగ్లర్ల యంత్రాంగం ప్రభుత్వ యంత్రాంగంకన్న పకడ్బందీగా డిసిప్లిన్డ్‌గా వుంటుంది. ప్రతి పెద్ద స్మగ్లరుకీ సాగరమధ్యంలో పరుగులు తీసే బ్రహ్మాండమైన మెకానైజ్డ్ బోట్లు వుంటాయి. ప్రభుత్వానికైనా తగిన ఛేజింగ్ బోట్లువుండేవి కావేమోగాని అంతకంటె పవర్‌ఫుల్ బోట్లు ఎన్నో వుండేవి స్మగ్లర్లకు.

ఎమర్జన్సీకి ముందు ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన రకరకాల ఆంక్షలతో నిర్బంధాలతో యీబోట్ల కార్యక్రమాలు దాదాపు నిలిచిపోయాయి. స్మగ్లర్లు జైళ్ళకుపోయారు. కొంతమంది ఆస్తులు అప్పట్లో స్వాధీనం చేసుకోబడ్డాయి కూడా.

చాలామంది స్మగ్లర్లు యీబోట్లకు లైసెన్సులు ప్రభుత్వంనుంచే సంపాదించుకునేవారు. స్మగ్లింగ్ చేస్తామంటే ఏప్రభుత్వమిస్తుంది గనుక బోట్లకు— అందునా అత్యంత ఆధునికమైన మెకానైజ్డ్‌బోట్లకు? కాగా ఏదో పక్కదారి తొక్కి ప్రభుత్వ అధికార్లను లొంగదీసుకుని యీ 'బోట్లవ్యాపారానికి' లైసెన్సులు తెచ్చుకునేవారు. సముద్రయానానికి చెందిన యీ మెకానైజ్డ్‌బోట్లు ఎందుకు ఉపకరిస్తాయో — ముఖ్యంగా — స్మగ్లర్లకు — తెలిపే లైసెన్సులిచ్చేవారు ప్రభుత్వ అధికార్లు. ఇరువర్గాలకూ ప్రయోజనాలు వుండేవి. మద్రాసు సిటీకి చెందినంతవరకూ అలాటి మెకానైజ్డ్ బోట్లు ఎందరికున్నాయో యిప్పటికీ స్పష్టంగా తెలియడం లేదుగాని తెలుగు తమిళ సినీ తార షావుకారు జానకికి ఐదువున్నట్టుగానూ వైజయంతిమాలకు 2, కె. ఆర్. విజయకు 2, వున్నట్టుగానూ యీ మధ్యనే బైటపెట్టాడు అలాటి బోట్లు తనకూ గల ఒక పెద్ద మనిషి కాగడా కార్యాలయంలో.

ఎందుకసలు మీకబోట్లు? వాటితో మీరు చేసే వ్యాపారం ఏమిటి? అని ప్రశ్నించాడు కాగడాశర్మ. 'స్మగ్లింగ్‌కి అవి చాలా అవసరం' అన్నాడు ఆ బాబీ. "మీరు స్మగ్లరా?" అడిగాడు శర్మ.

"ఒకప్పుడు. కాని యిప్పుడు మానేశాను స్మగ్లర్లకూటమిలో ఒకడుగా జయప్రకాష్‌కు ప్రామిస్‌చేసి" అన్నాడు ఆతడు.

"సముద్రంలో చేపలు పట్టడానికీ, ఆచేపల్ని విపరీతంగా విదేశాలకు ఎక్స్‌పోర్టు చెయ్యడానికీ చెందిన వ్యాపారానికి యీబోట్లు అవసరమట. నిజంగా చేపల వ్యాపారం ఒకటి వుంటుంది, అందుకు ఒక పాతిక ముప్ఫయ్ లక్షల విలువైన ఫాక్టరీ కూడా అవసరం. ఆఫాక్టరీలో యీ చేపల్ని శుద్ధంచేసి చెడిపోకుండా తయారుచేసి షిప్‌మెంట్ చేస్తూ వుంటారు. "ఇది పైకి కనబడే వ్యాపారం. ఈ వ్యాపారం లేకపోతే యీవ్యాపారం అవిచెప్పకపోతే అసలు మెకానైజ్డ్ బోట్సుకు లైసెన్సులే లభించవు" అన్నాడతడు!

పోతే యీ బోట్లవల్ల జరిగే అసలు సిసలైన వ్యాపారం స్మగ్లింగ్. మీసా నిర్బంధాలు వచ్చాకా ఎమర్జన్సీ ప్రకటించబడ్డాకా యీస్మగ్లింగ్ 'కొంతవరకూ తగ్గింది. "ఇప్పటికీ మద్రాసులో ఫారన్ లిక్కరు దొరుకుతూనే వుంది. దొంగ వ్యాపారాలు చాలావరకూ సాగుతూనే వున్నాయి. ఎమర్జన్సీ పోయిన తర్వాత అన్నీ మామూలుగానే వున్నాయి"—

షావుకారు జానకికి విపరీతమైన విలువగల యీ మెకానైజ్డ్ బోట్లు అయిదువున్నాయి. ముప్ఫయ్ నలభై లక్షల విలువగల ఫాక్టరీ—ఎక్స్‌పోర్టు లైసెన్సులూకూడా వున్నాయి" అన్నది వార్త!

జానకిది పరిశుద్ధ బ్రాహ్మణ కుటుంబం. చేపలు తింటుందో తినదో తెలియదుగాని వ్యాపారం మాత్రం ముమ్మరంగా సాగించి వుంటుంది! ఫాక్టరీలో శుద్ధి చెయ్యబడి విదేశాలకు పంపబడే చేప ఒకటికి అక్కడి విలువ ప్రకారం ఏడు డాలర్లకు అమ్ముడుపోతుందట. జానకికంటె ఎక్కువగా ఆర్జించిన వాళ్ళెందరో వున్నారు ఫిలిం పరిశ్రమలో. ముఖ్యంగా హీరోలకంటె ఎక్కువేమీ ఆర్జించలేదు సినిమాల్లో జానకి. కాని ఎవరికీ అంతగా తెలియలేదు యీవ్యాపారం గురించీ అందులోని లాభాల గురించీ!

జానకిని పరిశ్రమగాని ప్రజలుగాని ఏనాడూ పెద్ద అందగత్తెల్లో ఒకతెగా లెక్కవెయ్యలేదు. కాని అందగత్తెలకుమించిన అసాధారణమైన ఆకర్షణలు ఎన్నోవున్నాయి ఆమెలో. వయసుమళ్ళినా కొత్తపిల్లకంటే సుందరంగా వుంటుంది ఆమె జాగ్రఫీ. కల్చరూ నెమ్మదైనభాషా కమ్మనిగొంతూ వకాబ్లరీ కళ్ళలో తియ్యని తేజస్సూ అహంకారంతొణకని సౌజన్యంఎన్నో వున్నాయి ప్రత్యేకమైన విలువలు ఆమెలో. ఏనాడూ ఎవర్నీ నొప్పించి ఎరుగదు. మానవతావాది. స్నేహపిపాసి. ఆత్మవంచనగాని విద్రోహంగాని ఎరుగనిది. ఇవే ఆమె ఉన్నతోన్నతమైన స్థితికి కారణ ప్రధాన కారణాలు. దేవలోకంలో రంభ ఊర్వశుల్ని కాదని భూలోకానికి దిగివచ్చినవాడు హేమమాలినిలాటివాళ్ళని పదిమందిని దిగదుడిచి పారేసి జానకినే ఎన్నుకుంటాడు అలాటి కాంపిటీషన్ ఏర్పడితే!



నిటారుగా పడుకుంటే యీ థ్రిల్లుండదు. ఓకాలు కాస్త పైకెత్తినప్పుడే ఛర్రున జల్లుమంటాయి మగాడివరాలు. శృంగారమైన తర్వాత నీళ్ళుకావాలి. నీళ్ళలో నే శృంగారం జరిగితే ఎప్పటిదప్పుడే కొట్టుకుపోతుంది. ఇబ్బందల్లా యిసుకతోనే! జయశ్రీ చిత్ర వారి "అడవిరాణి"లో కె. ఆర్. విజయ పడక పద్ధతి యిది!

జానకి సినిమానటిగానే ప్రజలకు తెలుసు. కాని ఐదు మెకానైజ్డ్ బోట్సు మైన్‌టైన్ చేస్తూ 'సముద్ర' వ్యాపారానికి అలవాటుపడ్డ రాటుదేరిన వ్యాపారకుశలి అన్నది వింటే ఆశ్చర్యంగానే వుంటుందిమరి!

శ్రీ కరుణానిధి మద్రాసుకు ముఖ్యమంత్రిగా వుండగా (ఒకప్పుడు) షావుకారు జానకికి ప్రత్యేకమైన విలువ యిచ్చేవాడు. ఇద్దరూ ఒకేచోట తటస్థపడ్డ సభలు గొప్పగా కళలూరేవి. అయితే సముద్ర వ్యాపారానికి చెందిన లైసెన్సులూ మెకానైజ్ బోట్లకు చెందిన లైసెన్సులూ రాష్ట్రప్రభుత్వానివి కావుకనుక వీటికీ కరుణానిధికీ సంబంధం వుండివుండదు. అప్పటి సెంట్రల్‌గవర్నమెంటు కష్టమ్స్ ఆఫీసరు శ్రీ వెంకట్రామన్. శ్రీ వెంకట్రామన్ యీ లైసెన్సులకు కారకుడట. ఇప్పుడు ఆ వెంకట్రామన్ అంతకంటె అత్యున్నతమైన పదవిలోనే వున్నారు కేంద్రప్రభుత్వంలో. "తరువాత ఒకరోజున కరుణానిధికీ కష్టమ్స్ ఆఫీసరు వెంకట్రామన్‌కీ కాంపిటీషన్ ఏర్పడింది. రగడజరిగింది. కరుణానిధికి కోపంవచ్చింది. వచ్చినా ఏమీ చెయ్యలేడు. కారణం వెంకట్రామన్ సెంట్రల్ ఆఫీసరు! చిట్టచివరికి చెయ్యీ చెయ్యీదాకా వస్తే అర్జంటుగా అప్పటి పోలీసు కమీషనర్‌కు ఫోన్‌పోయింది. కమీషనర్ శ్రీ మహాదేవన్ హుటాహుటిగా ఉరికాడు జానకి యింటిదగ్గరకు. ఇద్దర్నీ కాంప్రమైజ్‌చేసి ప్రశాంతంగా కొంపలకు చేర్చేశారాయన." ఇదీకథ! ఒకవైపునుంచి వినబడ్డకథనం! తర్వాత కరుణానిధి పదవిలోంచి



ఈ బోటికి వున్న మెకానైజ్డ్ బోట్ల కథ

పోయాడు. వెంకట్రామన్ మరొకచోటకు వెళ్ళిపోయారు.

జానకి వ్యాపారం మాత్రం జోరుగానే సాగుతోంది. స్మగ్లింగ్‌కు అనన్యంగా ఉపకరించే మెకానైజ్డ్ బోట్లతో జానకి కేవలం 'చేపల వ్యాపారమే' చేసింది. చేస్తోంది. ఈ వ్యాపారంవల్ల ఒక్కరోజుకి రెండు వేల రూపాయల ఆదాయం కనీసంగా వుంటుందట! నెలకు అరవై వేలు! తెలివి తేటల్లో [illegible] ణ్యంలో మొత్తం దక్షిణ [illegible] ను దిగదుడిచి పా[illegible] ద!

ఈ కథనం విన్న తర్వాత కాగడా శర్మకు [illegible] అనుమానమూ కలిగింది. జానకికి ఫోన్‌చేసి అడిగాడు శర్మ.

"ఆ వ్యాపారం వుందిగాని అది నాది కాదు. మావారిది. అంటే రెడ్డిగారిది" అంది శ్రీమతి జానకి.

"ఎన్ని బోట్లున్నాయి?" అన్న ప్రశ్నకు జవాబుగా "రెండు" అంది మొదట. "రెండేనా?" అన్న ప్రశ్నకు జవాబుగా "ఎన్నో నాకు తెలియదు. కావాలంటే వార్ని అడిగి చెబుతాను" అంది! ఆయనకు వున్న బోట్లెన్నో ఆమెకు సరిగ్గా తెలియదు!!

"ఫాక్టరీ విషయం ప్రస్తావించగా యిది వరకు వుండేది 20 లక్షల విలువైన ఫాక్టరీ. కాని యిప్పుడది అమ్మేసి మరో ఫాక్టరీ లీజుకు తీసుకున్నారు" అని జవాబిచ్చింది.

మొత్తంమీద కొన్ని విషయాలు నిజం. తక్కినవి మనం అడక్కూడదు!

* * *

ఆ రోజుల్లో సతీసావిత్రి యమధర్మరాజు వెంటబడి భర్త ప్రాణాలు తెచ్చుకోగలిగింది. ఈనాటి అపర సతీసావిత్రి కె. ఆర్. విజయ. ఎంతటి సమున్నత సౌష్టవాంగి అనిపించుకుందో అంతటి మహానటి కూడా. సాంఘికాల్లో ఎంత చక్కగా రాణిస్తుందో 'దేవత'ల పాత్రల్లో అంత ప్రగాఢంగానూ ముద్రవేసింది ప్రజల్లో. సహజంగా పవిత్రభావాలూ దైవచింతనాగలది గనుకనే డివైన్ రోల్స్‌లో అంతగా రాణించగలిగింది. ఒకనాడు నాది 'రిచ్చెడ్ లైఫ్' అని గుండెలమీద చెయ్యివేసుకుని నిజం చెప్పగలిగిన ఏకైక తారకూడా. అదృష్టం కలిసొచ్చింది. ప్రఖ్యాత తార అయింది. సుదర్శన్ చిట్ ఫండ్ కంపెనీ అధినాయకుడు వేలాయుధన్ పెళ్ళాడాడు.

వేలాయుధన్ విజయ అందచందాల్ని ప్రేమించి పెళ్ళాడాడా, విజయ వేలాయుధన్ ధనకనక వస్తువాహన సంపత్తిని చూసి పెళ్ళాడిందా అన్నది వేరేప్రశ్న. విజయకు తారగా డబ్బుకు లోటు లేదు. కాగా ధనసంపత్తిని ప్రేమించి ఒకడికి లొంగిపోయిందంటే ఒప్పుకోదగ్గ విషయం కాదు. ఏదో ఒక ముహూర్తం యిద్దర్నీ భార్యాభర్తలుగా చేర్చింది ఒకచోట.

వేలాయుధన్‌కి యితర హంగామాతోబాటు ఒక ఛార్టర్డ్ విమానం కూడావుంది. వ్యాపార వ్యవహారాలకూ వ్యక్తిగత ప్రయాణాలకూ ఎంతో అనుకూలం ఆవిమానం. వేలాయుధన్ మీద ఎన్నో కథలు వున్నాయి. ఎన్నో అభియోగాలు కూడా వచ్చాయి. సుదర్శన్ చిట్ ఫండ్స్‌మీద కూడా అమధ్య రకరకాల కథలు వినబడ్డాయి. లక్షలాది 'మిసప్రోప్రియేట్' చేశాడన్న [illegible]



ఆమెకు బ్లౌజులేదు. ముఖంలో సంతృప్తి కనిపిస్తోంది. అతడికి ఉద్రేకంలేదు. ప్రశాంతతలో పడ్డాడు. కాగా యిదేదో తుఫాన్ తగ్గిన తర్వాత మిగిలిన అవశేషం మాత్రమే! ఆమె మెడలో యేదో నల్లపూసల చైనొకటి కనిపిస్తోంది సొంత పెళ్ళానికి యింతగా మక్కువ తీర్చగల మొగుళ్ళరుదు యీరోజుల్లో. సంగతేమిటన్నది త్రిమూర్తి వారి ప్రొడక్షన్ నెం. 4 లో వివరిస్తారు మనకి కృష్ణ జయప్రద!

ఆనాడు సతీసావిత్రి యముణ్ణి సాధించింది యీనాడు కె. ఆర్. విజయ సావిత్రిగా మారింది డ్యూబైనుంచి భర్తను రక్షించి తెచ్చుకుంది

